వాయిస్ సకల సాహిత్యాల వేదిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital



Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


10-09-2025, బుధవారం




## భారత్ కు వందశాతం సుంకాలతో ట్రంప్ నిర్ణయం

**వాషింగ్టన్, సెప్టెంబర్10:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను అనుకున్నవిధంగానే భారతదేశంపై భారీ సుంకాలను విధించారు. ఇటీవల భారతదేశం చైనా, రష్యాలతో స్నేహసంబంధాలను పెంచుకుంటూ ఉండడం ట్రంప్ కు గిట్టని వ్యవహారంగా మారింది. తమను కాదని వేరేదేశాలతో సంబంధాలను మెరుగుపరచుకోవడం గిట్టని ట్రంప్ మరింత భారాన్ని మోపుతున్నారు. ఇందులో భాగంగా రష్యాఉక్రెయిన్ యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉందని, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందనే కారణంగా ట్రంప్ 25 శాతం నుంచి 50శాతానికి సుంకాలను విధించారు. అంతేకాక భారత్, చైనాతో పాటు ఆయా దేశాల దిగుమతులపై వందశాతం సుంకాలు విధించాలని యూరోపియన్ యూనియన్ (ఇయూ) దేశాలను కోరినట్లు తెలుస్తోంది. అధికారులతో భేటీ అయిన ట్రంప్ వాషింగ్టన్ లో సీనియర్ అమెరికన్, యూరోపియన్ యూనియన్ అధికారులు రష్యాపై ఆంక్షలు విధించే అంశంపై భేటీ అయ్యారు. ఈయూ అధికారులతో ట్రంప్ కాన్ఫరేన్స్ కాల్లో మాట్లాడారు. రష్యా మరింత ఆర్థిక ఒత్తిడిని తీసుకొచ్చేందుకు భారత్, చైనాపై వందశాతం సుంకం విధించాలని వారికి సూచించినట్లు సమాచారం. ఆ దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని ఆపేస్తామని చెప్పేవరకు ఈ సుంకాలు కొనసాగించాలని కోరారు. ట్రంప్ సూచనలు అమలుకు సిద్ధమన్న యూరోపియన్ యూనియన్ ట్రంప్ చెప్పిన వందశాతం టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమవుతున్న వేళ, ఆయన సూచనలు అమలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని యూరోపియన్ యూనియన్ అధికారులు పేర్కొన్నారు. భారతదేశంపై నిత్యం ఆరోపణలు చేస్తున్న ట్రంప్ రష్యా నుంచి అధిక చమురు కొనుగోలు చేస్తున్ననాటి నుంచి ఇండియాపై కక్షకట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. భారత్ నిర్ణయం వల్లే రష్యాఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్నదని నిందలు మోపుతున్నారు. అధిక సుంకాలతో ఇండియాపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారు. అయినా కూడా భారత్ ఎక్కడా వెనుకంజ వేయలేదు. తమదేశ ప్రయోజనాల కోసం ఎంత నష్టాలను అయినా భరిస్తామని కేంద్రం తేల్చిచెప్పింది. మొత్తం 254లో మూడోవంతు కంపెనీలపై అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వమించిన సర్వే నిర్వహించింది. వీటిల్లో దాదాపు అన్నీ చైనా విధించిన కొత్త టారిఫ్ లవల్లతమ ఆదాయం తగ్గుతోందని చెప్పాయి. బ్యాంకింగ్, కొన్నిరకాల ఇతర పరిశ్రమలు అమెరికాకు ఎటువంటి ఎగుమతులు, దిగుమతులు చేయడం లేదు. వీటిపై టారిఫ్ భారంఉండదు. అయినా కూడా మిగతా కంపెనీలపై పడుతున్న భారం అమెరికాకు నష్టాన్నే మిగులుస్తున్నాయి.

# మరో 2 రోజుల్లోనే మెగా డీఎస్సీ




.మొత్తం 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన నియామక ప్రక్రియ

.సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభనేపథ్యం

.విద్యాశాఖ నాలుగు విడతలుగా సర్టిఫికెట్ల పరిశీలన (వెరిఫికేషన్) పూర్తి చేసింది.

.జిల్లాల్లో పోస్టులకు అభ్యర్థులు లేకపోవడంతో 700 వరకు పోస్టులు మిగిలే అవకాశం ఉంది

**విజయవాడ, సెప్టెంబర్10:** ఏపీలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఇప్పుడు తుది అంకానికి చేరుకుంటోంది. ఎంతోకాలంగా నిరీక్షిస్తున్న అభ్యర్థులలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. గత కొన్నినెలలుగా ఈ ప్రక్రియ దశలవారీగా కొనసాగుతూ వచ్చినా, తుది జాబితా ఎప్పుడొస్తుందన్న ప్రశ్న అభ్యర్థులను కంగారు పెట్టింది. ఇప్పటికే విద్యాశాఖ నాలుగు విడతలుగా సర్టిఫికెట్ల పరిశీలన (వెరిఫికేషన్) పూర్తి చేసింది. అయితే ఇంకా కొంతమంది అభ్యర్థుల వివరాలపై స్పష్టత రాకపోవడంతో ఈ దశ కొంత ఆలస్యమైంది. అయినా చివరికి అన్ని అడ్డంకులు తొలగి, ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను ఈ నెల 12న విడుదల చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూ ఉన్న వేలాది మంది యువతకు అభ్యర్థుల కోసం ఇది ఒక సంతోషకరమైన పరిణామం. ఎందుకంటే, గత కొన్నేళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూ ఉన్న వేలాది మంది యువతకు ఈ నియామకాలు కొత్త ఆశలు నింపాయి. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేసుకున్నా, నియామకాలపై అనిశ్చితి నెలకొనడం వల్ల అభ్యర్థుల్లో ఆందోళన పెరిగింది. ఇప్పుడు తుది ఫలితాల ప్రకటనతో ఆ గందరగోళానికి ముగింపు పలకనుంది. మరోవైపు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల తుది జాబితాను సెప్టెంబరు 12న విడుదల చేసేందుకు పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన వారికి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నియామక పత్రాలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఒక్క అభ్యర్థిని మాత్రమే ధ్రువపత్రాల >>2

## లైబ్రరీల్లో కాళోజీ చరిత్ర గ్రంథాలు




**హైదరాబాద్, సెప్టెంబర్10(రవీంద్రభారతి):** కాళోజీ తన జీవితకాలంలో జరిగిన ప్రతీ ఉద్యమాన్నీ ఊపిరిగా మార్చుకున్నారని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ప్రాణఉన్నంతకాలం తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప ప్రజాకవి, ప్రజా ఉద్యమాలను ముందుండి నడిపించి చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయిన మహానుభావుడని, ఆయన జీవితచరిత్ర గ్రంథాలనను రాష్ట్రవ్యాప్తంగా అన్నిగ్రామాలు, గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతామని తెలంగాణరాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాళోజీ తెలంగాణలో జరిగిన గ్రంథోద్యమం, భాషోద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. గొప్పస్ఫూర్తినిచ్చిన ఆయనను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని బడి పలుకుల భాషకాదు మనకు పలుకుబడుల భాష కావాలని నిలదించారని చెప్పారు. ఆయన జీవిత చరిత్ర, రచనల గురించి వివరిస్తూ తెలంగాణ ఉద్యమకారులకు గొప్పస్ఫూర్తినిచ్చిన ఆయనను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర >>2

### దసరా ఉత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ, సెప్టెంబర్10:** విజయవాడలోని బెజవాడ దుర్గమ్మవారి ఆలయంలో దసరాఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవదాయశాఖకమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఈఓ వి.కె.శీనా నాయక్, ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్, ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, వేదపండితులు హాజరయ్యారు. ముఖ్యమంత్రికి వేదపండితులు వేదాశీర్వచనాలు అందించగా, కమిషనర్, ఈఓలుప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. మూలా నక్షత్రం రోజున రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. భక్తుల కోసం వైద్య సేవలు దసరాఉత్సవాల సందర్భంగా భక్తులకు వైద్యసేవలు అందించడానికి ఇద్దరు వైద్యులను కేటాయిస్తూ రాష్ట్ర వైద్యారోగ్య >>2



### 80 శాతం వీసాల తిరస్కరిస్తూ భారత్ కు కెనడా షాక్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్10:** విదేశాల్లో ఉన్నత విద్య అనగానే కెనడా చాలా మందికి ప్రాధాన్యమైన గమ్యం. అయితే తాజాగా ఆ దేశం భారతీయ విద్యార్థులకు తీవ్ర నిరాశ కలిగించింది. ఈ ఏడాది భారతీయుల నుండి వచ్చిన స్టూడెంట్ వీసా దరఖాస్తుల్లో దాదాపు80 వరకు తిరస్కరించబడ్డాయి. కెనడా ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షినివేదిక ప్రకారం గత దశాబ్దంలో ఇంత పెద్ద స్థాయిలో తిరస్కరణలు జరగడం ఇదే తొలిసారి. వీసానిరాకరణల ప్రభావంవీసా రిజెక్షన్ రేటు పెరగడంతో కెనడాలో చదువుకోడానికి వెళ్తున్న భారత విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. 2024లో కేవలం 1.88 లక్షల మందికి మాత్రమే అనుమతులు లభించాయి. ఇది రెండు సంవత్సరాల క్రితం కంటే సగానికి పైగా తగ్గిన సంఖ్య. ఒకప్పుడు భారతీయ >>2

## రాష్ట్రంలో భారీగా రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం



**హైదరాబాద్, సెప్టెంబర్10:** రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా, గతేడాది ఇదే నెల 20న నమోదయిన గరిష్ట డిమాండ్ 15570 మెగావాట్లు కాగా, ఈ నెల 8వ తేదీనే 15906 మెగావాట్లుగా నమోదయ్యింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్)పరిధిలో గతేడాదివానాకాలం పంటల సీజన్ లో సెప్టెంబర్ 20న నమోదయిన 9910 మెగావాట్ల గరిష్ట డిమాండ్ను తాజాగా ఈ నెల 8న 10450 మెగావాట్ల గరిష్ట డిమాండ్తో, 203.38 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగిందని ఆ సంస్థ సిఎండి ముషారఫ్ ఫరూఖీ వెల్లడించారు. పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో హైదరాబాద్లోని ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ఇంజినీర్ల, సూపెరింటెండింగ్ ఇంజినీర్లతో మంగళవారం సీఎండీ ఫరూఖీ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ జిల్లాల విద్యుత్ అధికారులు ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనానాటికి పెరుగుతున్న గృహ, పారిశ్రామిక విద్యుత్ వినియోగాలకు తోడు, ఈ వానా కాలం పంటల సీజన్ లో వ్యవసాయ వినియోగం కూడా భారీగా పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణజిల్లాల విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా వుంటూ, విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. తాజాగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నీటి లభ్యతతో రాష్ట్ర వ్యాప్తంగా వానా కాలం పంటల సాగు గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. గత ఏడాది ఇదే సీజన్ తో పోల్చుకుంటే విద్యుత్ వినియోగం దాదాపు 50 శాతానికి మించి నమోదవుతుందని వెల్లడించారు. ప్రధానంగా దక్షిణడిస్కం పరిధిలోని జిల్లాల్లో దాదాపు >>2

## యూరియా వాడకాన్ని తగ్గించేందుకు శాశ్వత చర్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్10:** దేశంలో యూరియా వాడకాన్ని తగ్గించేలా తగ్గించేలా కేంద్రం దీర్ఘకాల చర్యలు చేపట్టాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఆర్గానిక్ పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించి దేశంలో యూరియా వాడకాన్ని తగ్గించేలా దీర్ఘకాల చర్యలు చేపట్టాలని చెప్పారు. కనీసం 4050 వ్యవసాయ భూములను ఎరువులపై ఆధారపడని సేంద్రియ పద్ధతులకు మార్చాలని, దీనికి తగ్గట్టు పెద్ద ఎత్తున రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు అందించాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో పామాయిల్ పై దిగుమతి సుంకాలను పెంచి పామాయిల్ రైతులను రక్షించాలని కోరుతుంటే దిగుమతి అయ్యే పత్తిపై సుంకాన్ని ఎత్తివేయడం కేంద్ర ద్వంద్వ వైఖరిని ప్రతిబింబిస్తోందన్నారు. ఇప్పటికే యూరియా కొరతతో రైతులు ఇబ్బంది. కేంద్రం, అసమర్థతతో దేశంలో ఇప్పటికే యూరియా కొరతతో రైతులు ఇబ్బంది.ది పడుతున్నారని, కేంద్రం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వలన పత్తి రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. అక్రమ హెర్బిసైడ్ టాలరెంట్ విత్తనాలపై కేంద్రం ఇప్పటికీ ఒక సమగ్ర విధానం తీసుకోకపోవడం దారుణం అన్నారు. రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని,




అవసరమైతే దేశవ్యాప్తంగా, రైతు సంఘాలతో కలసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. దేశీయంగా రామగుండం, కాకినాడ వంటి ప్లాంట్లు నిలిచిపోవడం, కేంద్రానికి ముందుచూపు లోపించడం వల్ల యూరియా సరఫరా కష్టమైందని, ఫలితంగా నిరసనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కనీసం 10 వ్యవసాయ భూమిని ఆర్గానిక్ ఫార్మ్ గా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు.

## దేవుళ్ల వద్ద రాజకీయం చేసిననాయకులెవరు ఎదగలే- మంత్రి సీతక్క



**హైదరాబాద్, సెప్టెంబర్10:** మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్వహణపై రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. దేశం మొత్తం గర్వించేలా జాతర అభివృద్ధి పనులను చేపట్టాలని, ఈవిషయంలో అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగాఉండాలని ఆమె సూచించారు. వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈమహా జాతరకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడానికి సీఎం వారంలోగా పర్యటిస్తారని మంత్రి చెప్పారు. 150 కోట్లతో అభివృద్ధి పనులు, సీఎం పర్యటన మంగళవారం మంత్రి సీతక్క మేడారం గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర లతో కలిసి ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న విఐపి పార్కింగ్ రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, హరిత హోటల్ వంటి ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మేడారంలోని ఐటీడీ ఏ సమావేశపు హాల్లో అమ్మవార్ల >>2

## వైద్యరంగంలో విశిష్ట ఆవిష్కరణ దిశలో ప్రభుత్వం



**విజయవాడ, సెప్టెంబర్10:** వైద్య రంగంలో విశిష్ట ఆవిష్కరణ దిశలో తమప్రభుత్వం చర్యలుతీసుకుంటుందని ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్అబ్దుల్ నశీర్ అన్నారు. ఆరోగ్య విద్యలో అనేక సంస్కరణలు, నూతన వైద్యకళాశాలల ఏర్పాటు దిశలో విజయవంతంగా ముందుకు అడుగులు వేస్తోందని తెలిపారు. స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్యగా కళాక్షేత్రంలో మంగళవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం27, 28వస్నాతకోత్సవాల్లో గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్ వర్శిటీ కులపతి హోదాలో కీలక ఉపన్యాసం చేసారు. క్యాన్సర్ రహిత సమాజం-ఆధునిక పరిశోధనలు క్యాన్సర్ రహితసమాజం కోసం తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో వైద్య విశ్వవిద్యాలయ పరిధిలోని మెడికల్ కాలేజీల బోధనా స్పత్రుల్లో నిరంతరం పరిశోధనలు సాగుతున్నాయన్నారు. ఎటువంటి సంక్లిష్టశస్త్ర చికిత్సనైనా అందించే దిశలో కార్యచరణ చేపట్టామన్నారు. తరుణ వ్యాధుల నియంత్రణ, క్షేత్రస్థాయి నుంచి ఆస్పత్రుల ఆధునీకరణ ఇతరంశాల్లో స్థాయిలో విలేజీక్లినిక్ల ఏర్పాటు విస్తృతంగా సాగుతుందన్నారు. ఇక వైద్య విద్యలో తమ ప్రభుత్వం ఒక స్థిర చిత్తంతో ఉందన్నారు. గ్రామీణ ఆరోగ్యవిశ్వవిద్యాలయం అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తుందని తెలిపారు. ప్రతి వైద్యకళాశాల బోధనాస్పత్రిలో ఆధునీక వైద్యచికిత్స విధానాల్లో శిక్షణ, అత్యాధునీక వైద్యపరికరాలు వినియోగం జరుగుతుందన్నారు. ఎటువంటి సంక్లిష్ట రోగ స్థితులకైన చికిత్స అందుతుందన్నారు. హృద్రోగం, కిడ్నీ, ఆర్థోపెడిక్, పిడియాట్రిక్స్ సేవలు లభిస్తాయన్నారు. అంతర్జాతీయ గుర్తింపు ఉన్న వైద్యులు, బోధకులు, శస్త్రచికిత్స నిపుణులు అందుబాటులో ఉన్నారన్నారు. సన్మానాలు మరియుబహుమతులు ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీకి చెందిన కార్డియో దోరాసిక్ సర్జన్ డాక్టర్ ఒపి యాదవకు >>2

## వైఎస్సార్సీ ఒక విషవృక్షం : మంత్రి సుభాష్



**విజయవాడ, సెప్టెంబర్10:** విషప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవ చేశారు. రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చీర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు. మంగళవారం వెలగపూడిసచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్యప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు. మూడుపర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన జగ్గిరెడ్డి అవగాహన లోపం ఉందనేది ఆయన మాటల తీరుతో అర్థమవుతుందన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు. శెట్టి బలిజలపై వివాదంశెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత జగ్గిరెడ్డికి లేదని సుభాష్ స్పష్టంచేశారు. ఫోటోలతో ప్రచారం చేసుకోవడమనేది వైసీపీ నాయకులకు అలవాటు అని, తమకు వారిలా ఫోటోల పిచ్చిలేదని మంత్రి తెలియజేశారు. ఫోటోల పిచ్చితోనే 11 స్థానాలకే పరిమితమైనవారిలో జ్ఞానోదయం రావడం లేదని సుభాష్ వ్యంగ్యాసంధించారు. తమ ధోరణిని మార్చుకోకపోతే ఒకటికే పరిమితం కావలసి వస్తుందన్నారు. బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ఈనెల 12న విజయవాడలో బిసిమంత్రులు, శాసనసభ్యులతో సమావేశంకూడా నిర్వహిస్తున్నామన్నారు. స్థానికసంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బిసీల పట్ల మొసలికన్నీరు కారుస్తుందన్నారు. బిసిలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, బార్లు, వైన్ షాపుల్లో శెట్టి బలిజలకు అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి అవాకులుచవాకులుమాట్లాడుతున్నారన్నారు. యూరియా సరఫరాపై ఆరోపణలు యూరియా పై కూడా రైతుల్లో అనవసర భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈఖరీఫ్ సీజన్లో 7లక్షల మెట్రిక్‌టన్నుల యూరియానుఅందుబాటులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి5,69,712టన్నులు, ఈనెలలో 94,482 టన్నులు సరఫరా చేశారన్నారు.

## రాష్ట్రంలో భారీగా రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం

>>రెట్టింపు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతుందని చెప్పారు.యూనిట్ల వినియోగంతో మరీ ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో గతేడాది ఇదే నెల 1వ తేదీన 13.6 మిలియన్ యూనిట్లుగా వున్న వినియోగం ఈ ఏడాది అదే రోజున 33.82 మిలియన్ యూనిట్ల వినియోగంతో దాదాపు 148 పెరుగుదలను నమోదు చేసిందని పేర్కొన్నారు. ఇదే విధంగా పలు జిల్లాల్లో వినియోగం భారీగా పెరుగుతున్నదన్నారు.దక్షిణ డిస్కం పరిధిలో,ఈ ఏడాది అదనంగా దాదాపు 26 వేల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లు మంజూరు చేయడం జరిగిందని వివరించారు.ప్రస్తుతం గ్రామీణ జిల్లాల్లో 4.92 లక్షల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు వున్నాయని,ఎక్కడైనా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లో సమస్యలు ఏర్పడితే, వెంటనే మార్చేందుకు గాను తప్పనిసరిగా ప్రతి సర్కిల్ పరిధిలో తగినన్ని రోలింగ్ స్టాక్ లో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

## వైద్యరంగంలో విశిష్ట ఆవిష్కరణ దిశలో ప్రభుత్వం

>>డాక్టర్ ఆఫ్ సైన్స్ అవార్డుతో సత్కరించారు. 27వ స్నాతకోత్సవానికి సంబంధించి 53 మందికి, 28వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది వైద్యవిద్యార్థులకు పతకాలు, నగదు బహుమతులు అందజేసారు.కొందరు ఈకార్యక్రమంలో గవర్నర్‌నుంచి నాలుగు నుంచి ఆరు పతకాలు అందుకున్నారు.

## దేవుళ్ల వద్ద రాజకీయం చేసిననాయకులెవరు ఎదగలే

>>పూజారులు,అన్నిశాఖల అధికారులతో మేడారంజాతర 2026పై సమీక్షాసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భక్తుల సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.150 కోట్లను కేటాయించిందని, ఈ నిధులతో అధికారులు 100 రోజుల నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు గద్దెల ప్రాంతంలో ఆదివాసీ సంప్రదాయాలకు, పూజారుల మనోభావాలకు అనుగుణంగా శాశ్వతంగా ఉండే విధంగా నూతన హంగులతో అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. మేడారం గ్రామస్థులు, పూజారుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. ఈ జాతర రాష్ట్ర పండుగతో పాటు మరో కుంభమేళా తరహాలో జరగనుందని, దీనికి సాధారణ పౌరుల నుండి రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి ముఖ్యులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వివిఐపిలకు ఇబ్బందులు లేకుండా విమానాలు సైతం దిగే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆమె అన్నారు. దేవుళ్ల ప్రాంతంలో రాజకీయాలు చేసే ఏ నాయకుడూ ఎదగలేరని, రాబోయే మహా జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. భక్తుల్లో అమ్మవార్లపై భక్తి, విశ్వాసం పెంపొందించేలా జాతర ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## దసరా ఉత్సవాల ఆహ్వానపత్రిక

>>శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ ఈఓ వి.కె. శీనా నాయక్ వైద్యారోగ్య శాఖకు రాసిన లేఖ మేరకు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ ఉదయకృష్ణలను డిప్యుటేషన్‌పై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానానికి కేటాయించారు. ఘాట్‌రోడ్డుపై, కనకదుర్గానగర్ వైపు అంబులెన్స్‌లను కూడా సిద్ధం చేసినట్లు ఈఓ తెలిపారు. కాగా, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ తన కుటుంబంతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రసాదాలు, శేషవస్త్రం,మెమెంటోలను అందజేసి వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు.

## 80 శాతం వీసాల తిరస్కరిస్తూ భారత్ కు కెనడా షాక్

>> భారత విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. 2024లో కేవలం 1.88 లక్షల మందికి మాత్రమే అనుమతులు లభించాయి. ఇది రెండు సంవత్సరాల క్రితం కంటే సగానికి పైగా తగ్గిన సంఖ్య.ఒకప్పుడు భారతీయ విద్యార్థుల్లో 18మంది కెనడాను ఎంచుకోగా, ప్రస్తుతం ఆ సంఖ్య9కు పడిపోయింది.కెనడా తలుపులు కఠినతరం కావడంతో, భారతీయ విద్యార్థులు ప్రత్యామ్నాయ గమ్యస్థానాలను వెతుకుతున్నారు. ఈ క్రమంలో జర్మనీకి పెద్ద పీట వేస్తున్నారు. అప్‌గ్రాడ్ నివేదిక ప్రకారం ప్రస్తుతం 31 భారతీయ విద్యార్థులు జర్మనీలో చదవాలని భావిస్తున్నారు. తక్కువ లేదా ఉచిత ఫీజులు, ఇంగ్లిష్ మాధ్యమంలో అందుబాటులో ఉన్న కోర్సులు, బలమైన ఆర్థిక వ్యవస్థ, మెరుగైన ఉద్యోగ అవకాశాలు ఇవన్నీ జర్మనీని ఆకర్షణీయంగా మార్చాయి. గత ఐదేళ్లలో జర్మనీలో భారతీయ విద్యార్థుల సంఖ్య రెట్టింపై సుమారు 60,000కి చేరింది.

## మరో 2 రోజుల్లోనే మెగా డీఎస్సీ

>> పరిశీలనసీఎం చంద్రబాబు టైం టేబుల్‌ను బట్టి, సెప్టెంబరు 15 తర్వాత ఎప్పుడైనా నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. డీఎస్సీ మెరిట్ జాబితా ఇప్పటికే విడులైంది. మూడో విడతలోనూ ధ్రువపత్రాల పరిశీలనలో సుమారు 30 మంది అభ్యర్థులు తిరస్కరణకు గురయ్యారు. వీరి స్థానంలో కొత్తవారిని ధ్రువపత్రాల పరిశీలనకు పిలిచారు.సర్టిఫికెట్ల పరిశీలన కూడా కొలిక్కివస్తే.క్లారిటీవచ్చే అవకాశం ఉంది.తుది ఎంపిక జాబితాను రూపొందించి సెప్టెంబర్ 12వ తేదీన వెబ్‌సైట్‌లో ఉంచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అంతా అనుకున్నట్లు జరిగితే మొత్తం 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన నియామక ప్రక్రియ తుది దశకు చేరుకున్నట్లు అవుతుంది. కాగా రాత పరీక్ష అనంతరం రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం ఒక్క పోస్టుకు ఒక్క అభ్యర్థిని మాత్రమే ధ్రువపత్రాల పరిశీలనకు పిలిచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపట్టారు. కొన్ని జిల్లాల్లో పోస్టులకు అభ్యర్థులు లేకపోవడంతో 700 వరకు పోస్టులు మిగిలే అవకాశం ఉంది. మిగిలిపోయిన పోస్టులను వచ్చే డీఎస్సీలో భర్తీ చేయాలని అధికారులు భావిస్తున్నారు.

## లైబ్రరీల్లో కాళోజీ చరిత్ర గ్రంథాలు

>> ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజీ జరిగాయి.తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు వైభవంగా విశ్వవిఖ్యాతి గాంచిన జాతీయ కళావేదిక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన ఈ కార్యక్రమాలకు,ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఆబ్కారీశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, విశిష్ట అతిథులు తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, కాళోజీ ఫౌండేషన్ పొట్లపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కాళోజీ సాహితీ పురస్కారంతో నెల్లుట్ల రమాదేవిని సత్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు,రియాజ్,బాలాచారి,శ్రీనివాసరావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, కాళోజీ పురస్కార స్వీకర్త ప్రముఖ రచయిత్రి నెల్లుట్ల రమాదేవి తదితరులతో కలిసి జ్యోతిప్రకా సనంచేసి కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు.నా గొడవ పేరుతో రాసిన కవితలు ముందుగా ప్రముఖ రచయిత్రి,కాలమిస్ట్ నెల్లుట్ల రమాదేవిని ఘనంగా సత్కరించి కాళోజీ సాహితీ పురస్కారం ప్రదానంచేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జూపల్లి మాట్లాడుతూ సమాజ గొడవను తన గొడవగా మార్చుకుని నా గొడవ పేరుతో రాసిన కవితలు సమాజానికి మార్గదర్శ కాలుగా మారాయని తెలిపారు. సాహిత్యం కేవలం పుస్తకాల కోసం కాదు సమాజ మార్పు కోసమనే సత్యాన్ని గుర్తుచేస్తుందని, తెలంగాణ సాహిత్య వారసత్వం కవిత్వం, గేయాలు, వచ నానికి పుట్టిల్లు సంప్రదాయ కళలు, జానపదగీతాలు సాహిత్య సంపదతో మన రాష్ట్ర ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.రచనలు,కవితలు,వ్యాసాలు,కార్టూన్లు సమాజంలో పరివర్తన తెచ్చేట వంటివన్నారు. అందుకే కవులు, రచయితలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోం దని చెప్పారు. అయితే వీటిని సోషల్ మీడియా ద్వారా సమాజంలోని ప్రతీ ఇంటికి, వ్యక్తికి చేరేవేసేలా,సమాజంలో నెలకొన్న దుస్థితి, దుష్పరిణామాల్లో సక్రమ మార్పువచ్చేలా సాహితీవేత్తలు కృషిచేయాలన్నారు.రాష్ట్ర సాంస్కృతి కశాఖ ఎల్లవేళలా పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని భరోసాని చ్చారు.చివరిగా కాళోజీ పురస్కార స్వీకర్త నెల్లుట్ల రమాదేవి కాళోజీ వంటి మహానుభావుడి పేరుమీద ప్రభుత్వ పురస్కారం పొందడం చాలా ఆనందంగా ఉందంటూ తన స్పందనను కొనసాగించారు.

## ముషీరాబాద్‌లోని అరేబియన్ మండి బిర్యానీలో బొద్దింక కలకలం




**హైదరాబాద్,సెప్టెంబర్10:**ముషీరాబాద్‌లోని అరేబియన్ మండి రెస్టారెంట్‌లో బిర్యానీ తినడానికి వచ్చిన కస్టమర్‌కు షాకింగ్ అనుభవం ఎదురైంది. ఆర్డర్ చేసిన బిర్యానీ ప్లేట్‌లో బొద్దింక కనిపించడంతో అతను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు.ఇలాంటి ఘటన ప్రఖ్యాతి గాంచిన రెస్టారెంట్‌లో జరగడం ఆశ్చర్యకరమని తెలిపాడు.కస్టమర్ వెంటనే రెస్టారెంట్ నిర్వాహకులను ప్రశ్నించగా వారు నిరక్ష్యంగా స్పందించారని ఆరోపించాడు.ఇది సాధారణ విషయమే" అన్నట్లుగా వ్యవహరించడంపై మరింత ఆవేదన వ్యక్తం చేశాడు.రెస్టారెంట్‌లో పరిశుభ్రతా ప్రమాణాలు లేకపోవడమే కాకుండా వినియోగదారుల ఆరోగ్యాన్ని సైతం పణంగా పెడుతున్నారని మండిపడ్డాడు.తాను బిర్యానీలో బొద్దింక ఎలా వచ్చిందని అడగగా నిర్వాహకులు సముదాయించి బయటకు పంపివేశారని తెలిపాడు. కస్టమర్ మాటల్లోనే కాకుండా సోషల్ మీడియాలోనూ ఈ ఘటనకు సంబంధించిన వివరాలు పంచుకోవడంతో ఇది పెద్ద చర్చనీయాంశమైంది.ప్రజల ఆరోగ్యం పక్కన పెట్టి ఇలాంటివి జరుగుతుంటే ఎవరూ భద్రంగా తినలేరని ఆందోళన వ్యక్తం చేస్తూ.. వెంటనే ఆ రెస్టారెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు జోక్యం చేసుకొని తగిన తనిఖీలు చేసి న్యాయం చేయాలని కోరాడు.

# బోలెడంత ఆదాయం.. అయినా రేషన్ తీసుకుంటున్నారా? జైలు శిక్ష తప్పదు

**హైదరాబాద్,సెప్టెంబర్10:**ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించి కొన్ని స్పష్టమైన నిబంధనలు పెట్టింది. ముఖ్యంగా, ప్రభుత్వ ఉద్యోగులు ఈ పథకానికి అర్హులు కాదు. ఎందుకంటే వారికి ప్రతి నెలా జీతం నిర్దిష్టంగా వస్తుంది, కాబట్టి రేషన్ మీద ఆధారపడే పరిస్థితి ఉండదు. అలాగే, ఫోర్ వీలర్ వాహనాలు కలిగిన కుటుంబాలు కూడా ఈ పథకానికి అర్హులు కారని నిబంధనలో ఉంది. ఎందుకంటే కారు కొనుగోలు చేయగలిగినవారు ఆర్థికంగా బలంగా ఉన్నట్టే భావిస్తారు. ఇంకమ్ ట్యాక్స్ చెల్లించే వారు కూడా ఈ పథకానికి దూరంగా ఉండాలి. వారి ఆదాయం స్థాయి పేదల కంటే ఎక్కువగా ఉన్నందువల్ల వారికి ఉచిత రేషన్ అవసరం ఉండదు.కానీ అర్హత లేకుండా రేషన్ తీసుకునేవారు ఈ పథకం ఉద్దేశం నిజంగా బతుకుదెరువు కోసం కష్టపడుతున్న కుటుంబాలకు సహాయం చేయడం. కూలీలు, నిరుద్యోగులు, తక్కువ ఆదాయ వర్గాల వారు ఈ పథకం ద్వారా తమ అవసరాలు కొంతవరకు తీర్చుకుంటారు. కానీ అర్హత లేకుండా రేషన్ తీసుకునేవారు ప్రభుత్వ నిధులపై భారంగా మారుతారు. ప్రభుత్వానికి జరిగే నష్టం చివరికి మనందరికీ బరువవుతుంది, ఎందుకంటే ఈ పథకం నడపడానికి కావాల్సిన నిధులు మనం చెల్లించే పన్నుల ద్వారానే వస్తాయి. అక్రమంగా రేషన్ పొందితే దాని పరిణామాలు తీవ్రమైనవే. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం, తప్పుడు డాక్యుమెంట్లు చూపించి లేదా తప్పుడు వివరాలు ఇచ్చి రేషన్ తీసుకోవడం నేరంగా పరిగణించబడుతుంది. పట్టుబడితే ఇప్పటి వరకు తీసుకున్న మొత్తం రేషన్ విలువను ప్రభుత్వానికి తిరిగి చెల్లించాల్సి వస్తుంది. అంతే కాకుండా పెద్ద మొత్తంలో జరిమానా కూడా పడే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష విధించే అవకాశమూ ఉంది. అంటే, తప్పుడు పద్ధతిలో రేషన్ సరుకులు తెచ్చుకోవడం వల్ల ఆర్థిక నష్టంతో పాటు, వ్యక్తిగత ప్రతిష్టకూ భంగం



కలుగుతుంది.ఈ పథకం వల్ల వేలాది కుటుంబాలు ప్రభుత్వం ఉచిత రేషన్ పథకాన్ని సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేసే సాధనంగా రూపొందించింది. ఈ పథకం వల్ల వేలాది కుటుంబాలు కనీస అవసరాలను తీర్చుకుంటున్నాయి. ఇలాంటి సమయంలో అర్హత లేకుండా ఈ పథకం ఉపయోగించుకోవడం, కేవలం చట్ట విరుద్ధం మాత్రమే కాదు, నైతికంగా కూడా తప్పే. నిజంగా అవసరం లేని వారు రేషన్ తీసుకోవడం వల్ల నిజమైన పేదల వాటా తగ్గిపోతుంది. అందువల్ల ఈ పథకానికి అర్హత లేని వారు దాని నుండి దూరంగా ఉండాలి. మీ ఆదాయం బాగానే ఉంటే, రేషన్ కోసం లైన్‌లో నిలబడటానికి బదులుగా, ఆ అవకాశం నిజంగా అవసరం ఉన్నవారికి ఇవ్వడం మంచిది. ఇది ఒకవైపు చట్టపరమైన సమస్యల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది, మరోవైపు సమాజంలో న్యాయం జరుగడానికి సహకరిస్తుంది.లిగిన గొప్ప సహాయం.

## మూడు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు



**విజయవాడ,సెప్టెంబర్10:**ఆంధ్రప్రదేశ్‌పై ఉపరితల ఆవర్తన ప్రభావం పెరుగుతోందని,దాని ప్రభావంతో రాబోయే మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ముఖ్యంగా పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈరోజు భారీవర్షాల ముప్పు ఉన్నజిల్లాలు ఈరోజు అల్లూరి సీతారామరాజు,ఏలూరు,ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల,పల్నాడు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీవర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడేఅవకాశం ఉంది.తీరం వెంబడిఈదురుగాలులు-మత్స్యకారులకు హెచ్చరిక ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారే అవకాశాన్ని పరిగణలోకితీసుకుని,ఎల్లుండి(రేపటినుంచి)మత్స్యకారులు వేటకు వెళ్లకుండా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.తెలంగాణలో వర్షాలు:రెండు రోజులపాటు భారీ వర్ష సూచనతెలంగాణ రాష్ట్రంపై కూడా రుతుపవన ద్రోణి ప్రభావం చూపుతోంది. ఈశాన్య బంగాళాఖాతం నుంచి తూర్పు దిశగా కొనసాగుతున్న ఈ ద్రోణి వల్ల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.ఈరోజు వర్షాలుపడేజిల్లాలుఆదిలాబాద్,కొమరంభీంఆసిఫాబాద్,మంచిర్యాల,నిర్మల్,జయశంకర్‌భూపాలపల్లి,ములుగు,భద్రాద్రికొత్తగూడెం,ఖమ్మం,మహబూబాబాద్,వరంగల్,హన్మకొండ,జనగాం,సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్,మేడ్చల్ మల్కాజిగిరి ఈ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.రేపటి వర్ష సూచన ఉన్న జిల్లాలురేపు కూడా పై జిల్లాలతోపాటుయాదాద్రిభువనగిరి,వికారాబాద్,సంగారెడ్డి,మెదక్,కామారెడ్డిల కూడా వర్షాల ముప్పు ఉందని వాతావరణ కేంద్రంహెచ్చరించింది.బలమైన గాలులు వీచే సూచన ఈ రోజు మరియు రేపు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.ప్రజల కోసం జాగ్రత్తల సూచనలుచెట్ల క్రింద నిలబడకుండా ఉండాలి శిథిల భవనాలు,హోర్డింగ్స్ వద్ద రాకుండా చూసుకోవాలి ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి.విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఈ సూచనలు జారీ చేశారు.

## నేపాల్ బాధితులతో వీడియో కాల్ తో మంత్రి లోకేశ్ ఓదార్పు



**విజయవాడ,సెప్టెంబర్10:** నేపాల్‌లో జరుగుతున్న ఆందోళనల కారణంగా రాజధాని ఖాట్మండులో చిక్కుకుపోయిన మంగళగిరి వాసులతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నేరుగా మాట్లాడారు. వీడియో కాల్ ద్వారా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నేపాల్‌లో మొత్తం 241 మంది ఆంధ్రప్రదేశ్ యాత్రికులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది.యాత్రికుల ఆవేదన, ప్రభుత్వ భరోసా మంగళగిరికి చెందిన మాచర్ల హేమసుందర్ రావు, దామర్ల నాగలక్ష్మి తదితర 8 మంది యాత్రికులు ప్రస్తుతం ఖాట్మండు ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఉన్న ఒక హోటల్‌లో ఉన్నారు.వీరు మంత్రి లోకేశ్‌తో వీడియో కాల్‌లో మాట్లాడి తమ ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేశారని, తీవ్ర భయాందోళనకు గురయ్యామని తెలిపారు. తమతో పాటు మరో 40 మంది తెలుగువారు కూడా అదే హోటల్‌లో ఉన్నట్లు వారు వివరించారు.దీనిపై స్పందించిన మంత్రి లోకేశ్,ఎవరూ ఆందోళన చెందవద్దని,అందరినీ క్షేమంగా రాష్ట్రానికి తీసుకువచ్చే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. బాధితులతో నిరంతరం టచ్‌లో ఉండి, వారికి అవసరమైన సహాయాన్ని అందించడానికి రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును నియమించినట్లు తెలిపారు.ఉన్నతాధికారులతో లోకేశ్ సమీక్ష ఈ విషయంపై మంత్రి లోకేశ్ వెంటనే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఏపీ భవన్ అధికారి అర్జా శ్రీకాంత్‌తో పాటు సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా,ముఖేశ్ కుమార్ మీనా,కోన శశిధర్,అజయ్ జైన్, హిమాన్షు శుక్లా,జయలక్ష్మి ఈ సమావేశంలో పాల్గొన్నారు.నేపాల్‌లో చిక్కుకున్న వారిని సురక్షితంగా వెనక్కి రప్పించేందుకుభారత విదేశాంగ శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, సాధ్యమైనంత త్వరగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని లోకేశ్ అధికారులను ఆదేశించారు.

## ఘోరం.. మాజీ ప్రధాని పై కర్రలతో దాడి

**నేపాల్,సెప్టెంబర్10:**నేపాల్‌లో ఉధృతమైన రాజకీయ సంక్షోభం-హింసతో అల్లకల్లోలం హిమాలయ దేశం నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తారస్థాయికి చేరింది.ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి, అవినీతి ఆరోపణలు,పాలన వైఫల్యాలపై వ్యతిరేక భావాలు గత కొన్ని వారాలుగా ఆందోళనల రూపంలో వెల్లువెత్తుతున్నాయి.మొదట శాంతియుతంగా సాగిన నిరసనలు ప్రస్తుతం హింసాత్మక రూపం దాల్చి, దేశాన్ని అస్థిరతలోకి నెడుతున్నాయి.ఈ నేపథ్యంలో ఇటీవల చోటుచేసుకున్న ఒక ఘోర సంఘటన మొత్తం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.మాజీ ప్రధాని నివాసంపై దాడి మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా నివాసాన్ని ఆందోళనకారులు ముట్టడించారు. ఖాట్మండులోని బుధానీలకంఠ ప్రాంతంలో వేలాది మంది నిరసనకారులు బలవంతంగా ఆయన ఇంట్లోకి చొరబడి, భద్రతా బలగాలను అధిగమించారు. ఇంట్లో ఉన్న దేవుబా (77) మరియు ఆయన భార్య అర్జు రాణాను బయటకు లాగి,తీవ్రంగా దాడి చేశారు. దేవుబాపై కర్రలతో దాడి చేయగా, అర్జుపై కూడా దారుణంగా దౌర్జన్యం జరిగింది.ఈ దాడిలో గాయపడిన వారిద్దరినీ సైన్యం తక్షణమే రక్షించి సురక్షిత ప్రదేశానికి తరలించింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు మరింత పెరిగాయి.ప్రధాని రాజీనామా-సైన్యం నియంత్రణలో రాజధాని దేశవ్యాప్తంగా హింస పెరుగుతుండటంతో,ప్రధానమంత్రి పుష్ప కమల్ దహాల్ ప్రచండ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన తప్పుకోవడంతో రాజకీయ శూన్యత ఏర్పడింది. పరిస్థితి అదుపులో లేకపోవడంతో రాజ్యాంగ పరిరక్షణ పేరుతో నేపాల్ సైన్యం నేరుగా రంగంలోకి దిగింది. ఖాట్మండు లోని సింగ్‌దర్బార్ సెక్రటేరియట్,త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం, పార్లమెంట్ భవనం, ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలను సైన్యం తన ఆధీనంలోకి తీసుకుంది. రాజధానిలో కర్ఫ్యూ వాతావరణం నెలకొని ఉంది.మృతులు,గాయాల సంఖ్య పెరుగుతూ ఇప్పటివరకు జరిగిన ఘర్షణల్లో 40మందికి పైగామరణించారని, 500 మందికిపైగా గాయపడ్డారని సమాచారం. ఆసుపత్రులు గాయపడిన వారితో నిండిపోగా,భద్రతా బలగాలు ఉద్రిక్తతలను అదుపులో పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయి.ఆర్మీ చీఫ్ ప్రభురామ్ శర్మ ప్రజలను శాంతి పాటించాలని విజ్ఞప్తిచేశారు.భారతదేశంఆందోళనలో నేపాల్‌లోని అనూహ్య పరిణామాలను భారత ప్రభుత్వం దగ్గరగా గమనిస్తోంది.ఢిల్లీలోని అధికార వర్గాలు, నిఘా సంస్థలు అక్కడి పరిణామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాయి.నేపాల్‌లో ఉన్న భారతీయుల భద్రతపై దృష్టి సారించినట్లు సమాచారం.రెండు దేశాల మధ్య సాంస్కృతిక,భౌగోళిక బంధాలు గాఢంగా ఉన్న నేపథ్యంలో, ఈ అల్లర్లు భారత్‌ను కూడా ఆందోళనకు గురి చేస్తున్నాయి.

## చంద్రబాబుపై తీవ్ర వ్యాఖ్యలతో విమర్శించిన వైఎస్ జగన్

**విజయవాడ,సెప్టెంబర్10:**ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల సమస్యపై మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలోనే రైతులు ఎరువులకోసంబారులు తీరుతున్నదృశ్యంచూస్తే ఇది ప్రభుత్వ వైఫల్యం అనిఆయన మండిపడ్డారు.ఈ పరిస్థితి ఎంత సిగ్గుచేటో చెప్పలేమని,ఒకవేళ ఈఅవమానం భరించలేని స్థితికివస్తే,చంద్రబాబు కూడా తీవ్ర నిర్ణయం తీసుకునే స్థితికి చేరుకోవాల్సి వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.తాడేపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన జగన్‌రాష్ట్రంలో నిజంగా ప్రభుత్వం ఉందా?" అనే సందేహం ప్రజలకు కలుగుతోందన్నారు. ఎరువుల కొరత సహజంగా రాలేదని, కావాలనే ప్రభుత్వం ఈ పరిస్థితిని సృష్టించిందని ఆయన ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ దందాలకు ప్రోత్సాహం ఇచ్చేందుకు అధికార యంత్రాంగం కృత్రిమ కొరత సృష్టిస్తోందని జగన్ విమర్శించారు.రైతుల కోసం అన్నదాత పోరు రైతుల సమస్యలపై వైసీపీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమం చేపట్టిన విషయాన్ని జగన్ గుర్తు చేశారు. రైతులు ఎరువుల కోసం పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని, ఆర్డీవో కార్యాలయాలకు వినతి పత్రాలు అందజేశామని చెప్పారు. అయితే, దానికి ప్రతిగా పోలీసులు అర్ధరాత్రి వచ్చి తమ నేతలకు నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. రైతుల కోసం పోరాడటం నేరమా అని ప్రశ్నించారు.పాలనలో వైఫల్యం-ప్రైవేటీకరణపై ఆరోపణలు రాష్ట్రంలో పాలన ప్రజల కోసం కాకుండా దోపిడీదారుల కోసం సాగుతోందని జగన్ అన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మెడికల్ కాలేజీలను పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో ప్రైవేట్ రంగానికి అప్పగించడం ప్రజలకు ముప్పు అని వ్యాఖ్యానించారు.వైద్యం,విద్య వంటి మౌలిక హక్కులు వ్యాపారం మారిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ విమర్శలు జగన్ మాట్లాడుతూ, తమ ఐదేళ్ల పాలనలో రైతులు ఎరువుల కోసం రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఎప్పుడూ రాలేదని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత పాలనలో రైతులు నెలల తరబడి కష్టాల్లో ఉన్నారని అన్నారు. అంతేకాకుండా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా దారుణంగా ఉందని, దేశంలోనే వెనుకబడిన స్థితికి చేరిందని ఆరోపించారు.ప్రజాస్వామ్యం క్షీణిస్తున్నదా? ప్రస్తుత పాలనలో ప్రజలకు గొంతు విప్పే స్వేచ్ఛ కూడా తగ్గిపోయిందని జగన్ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విలువలు కోల్పోతున్నాయని,రెడ్ బుక్ పాలనలో భయభ్రాంతులు పెరిగాయని చెప్పారు. కనీస బాధ్యతలను కూడా ప్రభుత్వం నిర్వర్తించలేకపోతోందని ఆయన ఆరోపించారు.



## నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు.. ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని

**విజయవాడ,సెప్టెంబర్09:** ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగుదశల్లో జరుపుతామని రాష్ట్రఎన్నికలక మిషనర్‌నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం రాజధాని అమరావతి లో ఎస్ఈసీ నీలంసాహ్ని మీడియాతో మాట్లాడుతూ ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు.అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర,బిహార్లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈసందర్భంగా ఆమె గుర్తు చేశారు.ఇక ఈవీఎంల కొనుగోలు,వినియోగంపై త్వరలోనిర్ణయం తీసుకుంటామని చెప్పారు.ఎన్నికలను మూడునెలల ముందుగానే నిర్వహించడం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడునెలల ముందుగానే అంటే.2026,జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్రఎన్నికల సంఘంకసరత్తుచేస్తుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడునెలలు ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది.ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు ఇటీవలలేఖలు రాశారు.నగరపాలక, పురపాలక సంస్థలు,నగరపంచాయతీల్లో కార్పొరేటర్లు,కౌన్సిలర్ల పదవికాలం 2026,మార్చిలో.అలాగే సర్పంచుల పదవీకాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్లో ముగియనుంది.దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్రఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు.ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ను అనుసరించి 2025 అక్టోబర్ 15 లోగా వార్డుల పునర్విభజన,రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిచేయాలి. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్లజాబితాను సిద్ధంచేసి,ప్రచురించాలి నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తిచేయాలి.నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధంచేయడం,సేకరణవంటివి పూర్తి చేయాలి.డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. చివరగా 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.





## విజయవాడ నగరం పరిధిలో మరో భారీ ఫ్లైఓవరు !



**విజయవాడ, సెప్టెంబర్09:** విజయవాడ నగరం పరిధిలో మరో భారీ ఫ్లైవోవరు అందుబాటులోకి రానున్నది. హైదరాబాద్ విజయవాడ 65వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గొల్లపూడి నుంచి పున్నమిఘాట్ వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. తాజాగా ఎన్హెచ్ 65 రహదారి విస్తరణ గొల్లపూడి వరకు పరిమితం చేయకుండా భవానీపురంలోని పున్నమిఘాట్ వరకు కొత్తగా విస్తరిస్తున్న నేపథ్యంలో కొత్తగా ఏర్పాటు చేసే 4 కిలోమీటర్లు పొడవున పైవంతెన నిర్మాణం చేపట్టాలనేది ప్రతిపాదన. ఇబ్రహీంపట్నంలోనూ ఓ పైవంతెనదీంతో పాటు ఇబ్రహీంపట్నంలోనూ ఓ పైవంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రతిపాదనలరు ఎన్హెచ్ఎ ఆమోదం పొందితే నగర ప్రజలట్రాఫిక్ కష్టాలు తీరతాయి. బ్రహీంపట్నం ఊరిలో1.3 కిలోమీటర్ల మేరమరో ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు వేస్తున్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీ వారు ఎన్హెచ్అధికారులకు ప్రతిపాదించారు. ఊరిప్రారంభం నుంచి చివరివరకు ఎటువంటి రహదారిప్రమాదాలకు తావులేకుండా ఫ్లైఓవర్ నిర్మించాలనే ఆలోచన చేసారు. హైదరాబాద్ వెళ్లేవారు, దుర్గగుడి, బస్టాండ్తో పాటు నగరంలోకి వచ్చే వారితో ఈమార్గంలో ట్రాఫిక్ రోజురోజుకు రద్దీగా మారుతోంది. ప్రయాణికులు రోడ్డు మీదే ఇబ్బందులు పడరతున్నారు. దీనికి పరిష్కారంగా రహదారిని పున్నమిఘాట్ వరకు విస్తరించడమే భారీ ఊరట కలిగిస్తుంది. కాగా పైవంతెన కూడా నిర్మిస్తే నగరవాసులకు పెద్దవరం కాబోతోంది. ప్రతిపాదనల ప్రకారం గొల్లపూడి పశ్చిమ బైపాస్ దగ్గర ఈ పైవంతెన నిర్మాణం మొదలై దుర్గగుడి వంతెనలో కలుస్తుంది. ముందుగా అనుకున్న విధంగా రహదారి విస్తరణ చేపడితే గొల్లపూడి నుంచి భవానీపురం, ఇబ్రహీంపట్నం పరిధిలో ఆరు లైన్ల విస్తరణకు దాదాపు 150 ఎకరాలు అవసరం అవుతుంది. అయితే ఆయా ప్రాంతాల్లో మార్కెట్ విలువ ప్రకారం ఎకరం ధర రూ.1030 కోట్లు ఉంది. భూసేకరణకు రూ.100లకోట్లలో పరిహారంచెల్లించాలి. దారిపొడవునా ఉన్నదుకాణ, వ్యాపారసముదాయాలను పూర్తిగానో పాక్షికంగానో తొలగించాల్సి వచ్చేది. కోర్టుల్లో వివాదాలువంటి అనేక సమస్యలు వచ్చే వీలుంది. ఇప్పుడు ఈ సమస్యలేవీ లేకుండా పైవంతెనతో పరిష్కారం చూపనున్నారు.

## నయనతారకు మద్రాస్ హైకోర్టు నోటీసులు



**విజయవాడ, సెప్టెంబర్09:** ప్రముఖ హీరోయిన్, లేడీ సూపర్స్టార్గా సినీ ఇండస్ట్రీలో తనకంటూ, ప్రత్యేకస్థానాన్ని ఏర్పరచుకున్న నయనతార, తాజాగా న్యాయపరమైన వివాదంలోచిక్కుబడ్డారు. ఈ సాంఘిక, సినీ ఆసక్తికి కేంద్రబిందువుగా మారింది ఆమెజీవితం ఆధారంగా రూపొందించిన డాక్యుమెంటరీ నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్, ఇది ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ నెట్ఫ్లిక్స్ లో రిలీజ్ చేయబడింది. డాక్యుమెంటరీలోనయనతారకెరీర్, వ్యక్తిగత జీవితం, సినిమాల వెనుక ఉండే కథలను ప్రదర్శించడంలో ప్రత్యేకత ఉంది. అయితే, ఈ ప్రాజెక్ట్ పట్ల కొన్ని నిర్మాతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా చంద్రముఖి, నాన్ రౌడీ ధాన్ వంటి సినిమాలకు సంబంధించిన కొన్ని క్లిప్పులు, తెర వెనుక ఫుటేజీలను డాక్యుమెంటరీలో వారి అనుమతి లేకుండా ఉపయోగించారని వారు కోర్టులో అభ్యంతరం చేసారు. కాపీరైట్ నిబంధనలను ఉల్లంఘించడమేనని వారు పేర్కొన్నారు. ఇది కాపీరైట్ నిబంధనలను ఉల్లంఘించడమేనని వారు పేర్కొన్నారు. దీంతో చంద్రముఖి నిర్మాత ఏపీ ఇంటర్నేషనల్, నాన్ రౌడీ ధాన్ నిర్మాత అయిననటుడు ధనుష్కు చెందిన నిర్మాణ సంస్థ కలిసిమద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. బుధవారం ఈ పిటిషన్పై విచారణ జరిపిన న్యాయస్థానం, నయనతారతో పాటు ఓటీటీ సంస్థ నెట్ఫ్లిక్స్కు కూడా నోటీసులు జారీ చేసింది. ఈ వివాదంపై అక్టోబర్ 6వ తేదీలో గాతమ వివరణ సమర్పించాలని ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాలతో ఈ వ్యవహారం కోలీవుడ్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నోటీసులపై నయనతార, నెట్ఫ్లిక్స్ ఏ విధంగా స్పందిస్తాయో వేచి చూడాలి.

## నిలిచిపోయిన గ్రీన్ కార్డ్ వీసాలు

ఇప్పటికేవల సవాదులపై ట్రంప్పలు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. అమెరికా లో భారతీయులకు గడ్డుకాలమే వచ్చింది. ప్రస్తుతం బ్రిటన్, కెనడా దేశాలుకూడా విదేశీయుల పై కఠినచర్యల కుదిగింది. అయితే ట్రంప్ అధ్యక్షుడిగా ఎంపికైన తర్వాతగ్రీన్కార్డులు, వీసాలజారీలపైపలుఆంక్షల్ని విధించారు. తాజాగా గ్రీన్కార్డ్ పొందడానికి అవకాశం ఉన్న మరో మార్గం కూడా తాజాగా నిలిచిపోయింది. ఈబీ3, ఈడబ్ల్యూ వీసాల జారీనియూ ఎస్స్టేట్ డిపార్ట్మెంట్నిలి పివేసింది. ఆర్థిక సంవత్సరానికి వాటి కోటా పూర్తి2024-2025ఆర్థిక సంవత్సరానికి వాటి కోటా పూర్తికావడమే అందుకు కారణం. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరం వరకు అమెరికా దౌత్య కార్యాలయాలు ఈ వీసాలను జారీ చేయవు. అక్టోబర్ఒకటి తర్వాతే కొత్త కోటాపై నిర్ణయం వెలువడనుంది.

# రాజస్థాన్ రాయల్స్ సీఈవో పదవి నుంచి తప్పుకున్న జేక్ లష్ మెక్క్రమ్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్10:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో అత్యంత పాత ఫ్రాంచైజీలలో ఒకటైన రాజస్థాన్ రాయల్స్ ఇటీవల అంతర్గత సమస్యలతో వార్తల్లో నిలుస్తోంది. ఇప్పటికే జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ భవిష్యత్తు గురించి అనేక ఊహాగానాలు వినిపిస్తున్న వేళ, ఇప్పుడు ఆ ఫ్రాంచైజీకి చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) జేక్ లష్ మెక్క్రమ్ తన పదవికి రాజీనామా చేయడం క్రీడాభిమానుల్లో చర్చనీయాంశమైంది. క్రిక్బజ్ వంటి ప్రతిష్టాత్మక క్రీడా మీడియా వర్గాల సమాచారం ప్రకారం, మెక్క్రమ్ తన రాజీనామా నిర్ణయాన్ని ఇప్పటికే సహచర ఉద్యోగులకు, కొన్ని ఇతర ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా తెలియజేశారని తెలిసింది. అక్టోబర్ నాటికి ఆయన తన బాధ్యతలన్నింటినీ పూర్తి స్థాయిలో వీడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. 28 ఏళ్ల వయసులోనే సీఈవోగా పదోన్నతి గతంలో జూనియర్ స్థాయిలో రాయల్స్లో చేరిన మెక్క్రమ్ ఆపరేషన్స్ విభాగంలో పనిచేసి 2021లో కేవలం 28 ఏళ్ల వయసులోనే సీఈవో (దినివీ) గా పదోన్నతి పొందారు. ఇటీవల జరిగిన సౌతాఫ్రికా టీ20 లీగ్ వేలంలో పార్ల్ రాయల్స్ టేబుల్ వద్ద ఆయన కనిపించకపోవడంతోనే ఆయన నిష్క్రమణపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఆ సమయంలో కోచ్ కుమార్ సంగక్కర ఫ్రాంచైజీ బాధ్యతలను ముందుండి నడిపించారు. ఈ పరిణామాలన్నీ గత ఐపీఎల్ సీజన్లో రాయల్స్ పేలవ ప్రదర్శన తర్వాతే మొదలయ్యాయి. 14 లీగ్ మ్యాచ్లలో కేవలం నాలుగింటిలో గెలిచి పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలవడంతో జులైలో జట్టు ప్రదర్శనపై సమీక్ష జరిగింది. ఆ తర్వాతే ఈ కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గత సీజన్ ముగిసిన వెంటనే మార్కెటింగ్ హెడ్ ద్విజేంద్ర పరాశర్ కూడా ఫ్రాంచైజీని వీడారు. సంజూ శాంసన్ యాజమాన్యాన్ని కోరినట్టు2026 ఐపీఎల్ వేలానికి ముందే తనను జట్టు నుంచి విడుదల చేయాలని లేదా ట్రేడ్ చేయాలని ఇటీవల సంజూ శాంసన్ యాజమాన్యాన్ని కోరినట్టు వార్తలు వచ్చాయి. చెన్నై సూపర్ కింగ్స్ ట్రేడింగ్ కోసం ఆసక్తి చూపినప్పటికీ, ఆ చర్చలు ముందుకు సాగలేదు. ఇప్పుడు వరుసగా కీలక వ్యక్తులు వైదొలగడంతో, జట్టు యజమాని మనోజ్ బదాలే నేరుగా రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది. ఆయన ఫ్రాంచైజీనాయకత్వ బాధ్యతలన్నింటినీ భారత్ నుంచి లండన్కు తరలిస్తున్నారని సమాచారం.

## పృథ్వీ షాకు 100 జరిమానా విధించిన ముంబై సెషన్స్ కోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్10:** యువ క్రికెటర్ పృథ్వీషా మరోసారి వివాదంలో చిక్కుకున్నాడు. ముంబైలోని దిండోషి కోర్టు ఆయనపై రూ.100 జరిమానా విధించడం జరిగింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్కు సంబంధించిన నోటీసులకు ఆయన స్పందించకపోవడం వల్ల ఈ చర్య తీసుకున్నారు. న్యాయస్థానం ఇప్పటికే పలుమార్లు పృథ్వీ షాకు సమాధానం ఇచ్చే అవకాశం కల్పించినప్పటికీ, ఆయన నుంచి ఎలాంటి ప్రతిస్పందన రాకపోవడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ వివాదం ఫిబ్రవరి 2023లో ముంబైలోని అంధేరిలో ఉన్న ఒక పబ్ బయట మొదలైంది. ఒక సెల్ఫీ తీసుకోవడం విషయంలో పృథ్వీ షా, సప్నా గిల్ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ ఘటన తర్వాత సప్నా గిల్, పృథ్వీ షా తనను వేధించారని ఫిర్యాదు చేసింది. మొదట పోలీసులు సప్నా గిల్ను ఈ దాడి కేసులో అరెస్ట్ చేశారు. అయితే గిల్ ఫిర్యాదును పోలీసులు నమోదు చేయకపోవడంతో ఆమె నేరుగా మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ను ఆశ్రయించింది. తరులపై వేధింపుల ఫిర్యాదు చేసింది. బెయిల్ పొందిన తర్వాత సప్నా గిల్ తన లాయర్ ద్వారా పృథ్వీ షా, అతని స్నేహితుడు ఆశిష్ యాదవ్, ఇతరులపై వేధింపుల ఫిర్యాదు చేసింది. ఆమె తన పిటిషన్లో భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని కీలక సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరింది. భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్లు 354 (వేధింపులు), 509 (మహిళల గౌరవానికి భంగం కలిగించే ఉద్దేశంతో




మాట్లాడటం లేదా సంజ్ఞలు చేయడం), 324 (ప్రమాదకరమైన ఆయుధాలు లేదా సాధనాలతో ఉద్దేశపూర్వకంగా గాయపరచడం) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరింది. పృథ్వీ షా, అతని స్నేహితుడు బ్యాట్తో దాడి చేశారని ఆమె ఆరోపించింది. ఈ సంఘటనకు సంబంధించిన ఒక వీడియో కూడా వైరల్ అయింది. ఈ కేసులో విచారణ కొనసాగుతుండగానే.. కోర్టు నోటీసులకు స్పందించిన పృథ్వీ షాపై ఈ జరిమానా విధించడం జరిగింది. న్యాయస్థానం దృష్టిలో ఈ జరిమానా చిన్నదే అయినా. అది కోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకు ఓ హెచ్చరికగా భావించవచ్చు.

## మైక్రో సాఫ్ట్ ఉద్యోగుల టైమింగ్స్ లో కఠిన నియమలు

**బెంగళూరు, సెప్టెంబర్09:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావంతో ప్రపంచంలోని టెక్ కంపెనీలు భారీగా ఉద్యోగుల తొలగింపులను చేపడుతున్నాయి. గూగుల్, మెటా వంటి సంస్థల మాదిరిగానే, మైక్రోసాఫ్ట్ కూడా దాదాపు 15,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఈ నేపథ్యంలో, మైక్రోసాఫ్ట్ ఇప్పుడు తన కార్యాలయ విధానాన్ని మరింత కఠినతరం చేస్తూ రిటర్న్ టు ఆఫీస్ విధానాన్ని పటిష్టం చేయాలని నిర్ణయించుకుంది. ప్రభావం, కొత్త విధానం వినియోగం పెరుగుతున్నందున, మైక్రోసాఫ్ట్ ఈ రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. మానవశక్తి కంటే పైనే ఎక్కువగా దృష్టి పెడుతున్న ఈ సంస్థ, ఉద్యోగుల ఆఫీసు టైమింగ్స్ను మరింత కఠినతరం చేస్తూ వారికి అంతర్గత ఈమెయిళ్లను పంపింది. 2026 జనవరి నుంచి ఉద్యోగులు వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయానికి వచ్చి పనిచేయాలని ఆదేశించింది. ఇది దశలవారీగా అమలులోకి రానుంది. ప్రస్తుతం ఉన్న ఫ్లెక్సిబుల్ వర్క్ పాలసీలో ఉద్యోగులు తమ టీమ్ లీడ్ అనుమతి లేకుండా 50 వర్కింగ్ అవర్స్ రిమోట్గా పనిచేయడానికి అవకాశం ఉంది. అయితే, ఈ విధానాన్నితొలగించి, ఉద్యోగులు ఖచ్చితంగా ఆఫీసుకు రావాలనే నిబంధనను మైక్రోసాఫ్ట్ మరింత కఠినం చేస్తోంది. దశలవారీ అమలు మొదటి దశ: 2026 జనవరి నుంచి పూగెట్ సౌండ్ ప్రాంతంలో ఈ విధానం అమలులోకి వస్తుంది. ఇక్కడ నివసించే ఉద్యోగులు ఫిబ్రవరి చివరి నాటికి వారానికి మూడు రోజులు ఆఫీసుకు హాజరు కావాలి. రెండో దశ:ఆ తర్వాత అమెరికాలోని ఇతర ప్రాంతీయ




కార్యాలయాలకు ఈ నిబంధన విస్తరిస్తుంది. మూడోదశ: అనంతరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఈ విధానం అమలులోకి వస్తుంది. మైక్రోసాఫ్ట్ తమ బ్లాగ్ పోస్ట్లో ఈ నిర్ణయం వెనుక గల కారణాలను స్పష్టం చేసింది. ఉద్యోగులు నేరుగాకలిసి పనిచేసినప్పుడు వారిపనితీరు మెరుగవుతుందని, మరింతఉత్సాహంగా, సమర్థవంతంగా పనిచేయ గలుగుతారని నమ్ముతున్నట్లు తెలిపింది.

## కుప్పకూలుతున్న దక్షిణాసియా రాజకీయాలు




**ఆదిలాబాద్, సెప్టెంబర్08:** రెండుసంవత్సరాల క్రితం శ్రీలంకలో తీవ్రమైన ఆర్థిక మాంద్యంతో దేశమొత్తం చిన్నాభిన్నమైంది. కరోనాతో టూరిజం పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలుఆహారానికి కూడా ఇబ్బందులుపడ్డారు. దీంతో ప్రజలుపార్లమెంట్, అధ్యక్ష భవనాలకు నిప్పుపెట్టారు. పెద్దఎత్తున నిరసనజ్వాలలు చెలరేగాయి. దీంతో ప్రభుత్వాలే మారాల్సి వచ్చింది. బంగ్లాదేశ్లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. షేక్ హసీనాకు వ్యతిరేకంగా ఆదేశ యువకులు చేసిన తిరుగుబాటుకు షేక్ హసీనా ఏకంగా దేశాన్ని విడిచి, భారతదేశంలో తలదాల్చుకోవాల్సి న పరిస్థితిఎదురైంది. ఇప్పుడునేపాల్ కూడా ఇదే జరుగుతున్నది. వేగంగామార్పులు చోటుచేసుకుంటున్న దక్షిణాసియా రాజకీయాలు దక్షిణాసియాలో రాజకీయాలు గతకొంతకాలం నుంచి వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దేశ నాయకులనే మార్చాలంటూ ఉద్యమాలు మిన్నంటుతున్నాయి. మన దేశపొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, మయన్మార్, ఇండోనేషియా, థాయిలాండ్, మలేషియా, నేపాల్ వంటి దేశాల్లో ప్రజలు తమ అసంతృప్తిని పెద్ద ఎత్తున వ్యక్తంచేశారు. అవినీతి, నిరుద్యోగం, న్యాయసంబంధ సమస్యలతో పాటుఇతర సమస్యలు ప్రజలకోపానికి కారణ మయ్యాయి. వీటితో పాటు తాజాగా నేపాల్ లో విధించిన సోషల్ మీడియా నిషేధం కూడా పెద్ద సమస్యగా మారింది. ఈ దేశాల్లో జరిగిన నిరసనల్లో కొన్ని సాధారణ అంశాలను గమనించినట్లైతే. అవినీతి, బంధుప్రీతిని వ్యతిరేకించడం, పేదలకు ఉద్యోగాలు లేకపోవడం, పారదర్శకత, సమానత్వానికి పోరాటం వంటి అంశాలు ఉన్నాయి. ఉద్యమంతో రాజీనామా చేసిన నేపాల్ ప్రధాని 2025 సెప్టెంబర్ 9న, నేపాల్ లోని జనరల్ జెడ్ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసింది. ఈ ఉద్యమం దెబ్బకు ప్రధాని కె.పి.శర్మ ఓలి తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో పరిస్థితి సద్దుమణుగుతుందని భావించారు. కానీ పరిస్థితి మరింతగా దిగజారింది. యువకుల నిరసనలు ఏమాత్రం తగ్గలేదు. దీంతో పోలీసుదళాలు రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్లు, ప్రత్యక్ష మందుగుండు సామగ్రి ఉపయోగిస్తూ నిరసనకారులను అణిచివేయాలని ప్రయత్నించినప్పటికి పరిస్థితి అదుపు తప్పడం లేదు. మంగళవారం నిరసనకారులు పార్లమెంటు, ప్రధాని అధికార నివాసాలను లక్ష్యంగా చేసుకున్నారు. ప్రధాని అధికార నివాసానికి నిప్పుపెట్టారు. దీంతో వెంటనే ప్రధాని ఓలి తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. సైన్యం బలవంతంగా ప్రధాని చేత రాజీనామా చేయించారు. బంగ్లాదేశ్ లో 2024లో భారీ నిరసనలు గతసంవత్సరం బంగ్లాదేశ్ లో షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమం నడిపారు. ఉద్యోగాల్లో కోటా వ్యవస్థను చర్చిస్తూ, అవినీతి, బంధుప్రీతిపై అవినీతిపరులైన రాజకీయ నాయకుల సమర్థనపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. అధికార బంధుప్రీతితో పాలించబడుతుందంటూ వేలాదిమంది ప్రజలు రోడ్డుమీదకు చేరి తమ నిరసనలు వెళ్లగక్కారు. ప్రభుత్వ అధికారాన్ని అణచివేయడం వలన షేక్ హసీనా రాజీనామా చేయాల్సి వచ్చింది. చేసేది లేక ఆమె తన ప్రాణాలను కాపాడుకునేందుకు భారతదేశం ఆశ్రయాన్ని పొందారు. ఇండోనేషియాలో ఎంపీల వేతనాలపై రగిలిన జ్వాల ఇండోనేషియాలోని జకార్తాలో ఎంపీలకు గృహభత్యాలు అత్యధికంగా ఉండటం వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున నిరసనగా మారారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఇతర సామాజిక రంగాల్లో కోతలు అమలు చేయడం ప్రజల కోపానికి కారణమైంది. ఎంపీలకు గృహభత్యాలు, పెన్షన్లు అధికంగా ఉండటం వ్యతిరేకించి వేలాదిమంది నిరసనలు చేపట్టారు. ఈ నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. కొన్ని చోట్ల భద్రతా కఠిన చర్యల కారణంగా తీవ్ర హింస జరిగినా కూడా ఉద్యమకారులు తమ నిరసనలు ఆపలేదు.

## ఎమ్మెల్యే అరెస్ట్పై నిరసనలు.. పరీక్షలు రద్దు

ఎమ్మెల్యే అరెస్ట్పై ప్రజలు ఆగ్రహించారు. భారీగా నిరసన తెలిపారు. ఘర్షణలు చెలరేగడంతో ఆందోళకారులతోపాటు పోలీసులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో కర్ఫ్యూ లాంటి ఆంక్షలు విధించారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడంతోపాటు పరీక్షలను రద్దు చేశారు. జమ్మూ కశ్మీర్లోని దోడా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దోడాకు చెందిన ఏకైక ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్ ఆ జిల్లా మేజిస్ట్రేట్ హర్విందర్ సింగ్ మధ్య వివాదం తలెత్తింది. గ్రామస్తుడికి అద్దె చెల్లించని ఆ ఎమ్మెల్యే ప్రజా దుర్వినియోగానికి పాల్పడ్డారని, అన్పార్లమెంటరీ భాష ఉపయోగించారని మేజిస్ట్రేట్ ఆరోపించారు. ఆప్ ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్పై కఠినమైన ప్రజా భద్రతా చట్టం కింద కేసు నమోదుకు సోమవారం ఆదేశించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఈ చట్టం కింద విచారణ లేదా ప్రాసిక్యూషన్ లేకుండా ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రెండేళ్లపాటు జైలులో ఉంచవచ్చు. లెఫ్టినెంట్ గవర్నర్ ఆధీనంలోని కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఒమర్ అబ్దుల్లా ఆరోపించారు. ఎమ్మెల్యే అరెస్ట్ ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని మరింత దెబ్బతీస్తుందని అన్నారు. వారికి ఆయన సంఘీభావం తెలిపారు. ఆప్ ఎమ్మెల్యేపై ప్రజా భద్రతా చట్టం (పీఎస్ఏ) ప్రయోగించి అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు.

## మెల్బోర్న్ భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్ రద్దు .. పూర్తి వివరాలు..ఇవే?

**న్యూఢిల్లీ, సెప్టెంబర్10:** భారత క్రికెట్అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మరో కీలక పర్యటనపై క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. రోహిత్ శర్మ సారథ్యంలో ఉన్న పురుషుల వన్డేజట్టుతో పాటు, భారత మహిళా క్రికెట్ జట్టు కూడా వచ్చే ఏడాది ఆస్ట్రేలియా గడ్డపై బరిలోకి దిగనుంది. వన్డేలు, టీ20లు, టెస్ట్ మ్యాచ్లతో కూడిన ఈ సిరీస్ ఇరుదేశాల మధ్య పోటీ స్థాయిని మరింత పెంచబోతోందనిఅంచనా. అయితే, ఈపర్యటనలో భాగంగా ముందుగా మెల్బోర్న్లో జరగాల్సి న ఒక మ్యాచ్ను వేరే వేదికకు మార్చినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. మెల్బోర్న్లోని జంక్షన్ ఓవల్ స్టేడియంలో వచ్చే ఏడాది మూడు వన్డేల్లో రెండవ మ్యాచ్ జరగాల్సి ఉంది. కానీ, రెండవ వన్డేను హోబర్ట్లో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. హోబర్ట్లోని బ్లండ్స్టోన్ అరెనా ఇప్పటికే అనేక అంతర్జాతీయ మ్యాచ్లకు ఆతిథ్యం ఇచ్చిన వేదిక కావడంతో, మ్యాచ్ సాఫీగా నిర్వహించగలమన్న నమ్మకం ఉందని దితి తెలిపింది. భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మహిళా జట్ల మధ్య మూడు మ్యాచ్ల వన్డే సిరీస్లో రెండవ మ్యాచ్ మెల్బోర్న్లోని జంక్షన్ ఓవల్ మైదానంలో జరగాల్సి ఉంది. కొత్త ఫ్లడ్లైట్లు ఏర్పాటు చేయరుకానీ, అప్పటికి ఈ మైదానంలో కొత్త ఫ్లడ్లైట్లు ఏర్పాటు చేయరు. దీని కారణంగా క్రికెట్ ఆస్ట్రేలియా ఈ మ్యాచ్ను హోబర్ట్కు మార్చింది. క్రికెట్ ఆస్ట్రేలియా క్రికెట్ ఆపరేషన్స్ హెడ్ పీటర్ రోచ్ మాట్లాడుతూ, ఈ




మ్యాచ్ను జంక్షన్ ఓవల్ నుంచి తరలించాల్సి రావడం, ఈ సీజన్లో మెల్బోర్న్లో మహిళల అంతర్జాతీయ మ్యాచ్లు జరగకపోవడం మాకు నిరాశ కలిగించింది. ఈ మ్యాచ్కు చాలా వారాల ముందే జంక్షన్ ఓవల్లోని లైట్లు ఏర్పాటు చేస్తారని మేమందరం ఊహించాం. మైదానంలో లైట్ల వెలుగులో మొదటి అంతర్జాతీయ మ్యాచ్ను నిర్వహించాలని ఎదురుచూస్తున్నాం. కానీఅది ఇకపైసాధ్యం కాదుఅనితెలిపాడు. 2026 లో భారత మహిళా జట్టు ఆస్ట్రేలియా పర్యటన గురించి మాట్లాడుకుంటే, ఇది మూడు మ్యాచ్ల టీ20 సిరీస్ను ఆడుతుంది. ఆ తర్వాత మూడు మ్యాచ్ల వీడీ। సిరీస్, తరువాత ఒకే టెస్ట్ మ్యాచ్ ఆడుతుంది. ఈ పర్యటనలో మొదటి టీ20 మ్యాచ్ ఫిబ్రవరి 15న జరుగుతుంది. చివరి టెస్ట్ మ్యాచ్ మార్చి 6న జరుగుతుంది. కానీ, దీనికి ముందు, భారత మహిళా జట్టు స్వదేశంలో జరిగే 2025 వన్డే ప్రపంచ కప్ టైటిల్ను గెలుచుకోవాలని కోరుకుంటుంది.

## మగ బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి



**టాలీవుడ్, సెప్టెంబర్10:** మెగా కుటుంబంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. టాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ తేజ్, నటి లావణ్య త్రిపాఠి దంపతులకు బాబు పుట్టాడు. హైదరాబాద్లోని ప్రముఖ రెయిన్బో ఆసుపత్రిలో లావణ్య బుధవారం తెల్లవారు జామున పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ హర్షవార్త తెలిసిన క్షణాల్లోనే సినీ వర్గాలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షల సందడి చేస్తున్నారు. వరుణ్ తేజ్, లావణ్య వివాహం, 2023 లోజరిగింది. అప్పటి నుంచి మెగా ఫ్యామిలీలో కొత్త జంటగా ఈ ఇద్దరూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. తాజాగా వారిద్దరి జీవితంలోకి వచ్చిన చిన్నారి, కుటుంబానికే కాదు, అభిమానులందరికీ సంతోషం నింపాడు. మెగాస్టార్ చిరంజీవి ఈ వార్త తెలియగానే మెగాస్టార్ చిరంజీవి తన తాజా సినిమా మన శంకరవరప్రసాద్గారు షూటింగ్ స్పాట్ నుండి నేరుగా ఆసుపత్రికి వెళ్లినట్లు సమాచారం. అక్కడ వరుణ్-లావణ్యలను కలిసి శుభాకాంక్షలు తెలిపారని ఆసుపత్రివర్గాలు వెల్లడించాయి. కొత్తబిడ్డరాకతో కుటుంబంలో మరింతఉత్సాహం వెల్లివిరిసిందని చెబుతున్నారు. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రివర్గాలు తెలిపాయి.

## బకాసుర రెస్టారెంట్ - హారర్ కామెడీ మిశ్రమంలో విఫల ప్రయత్నం

**టాలీవుడ్, సెప్టెంబర్10:** బకాసుర రెస్టారెంట్ కథ పరమేశ్ (ప్రవీణ్) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి చుట్టూ తిరుగుతుంది. బాస్తో రోజూ గొడవలు పడుతూ విసిగిపోయిన అతను, తన నలుగురు స్నేహితులతోకలిసి రెస్టారెంట్ ప్రారంభించాలని నిర్ణయిస్తాడు. అవసరమైన డబ్బుకోసం యూట్యూబ్ కంటెంట్ క్రియేట్ చేయాలనిప్లాన్ చేస్తారు. దెయ్యాలకు సంబంధించిన వీడియోలు ఎక్కువ పాపులర్ అవుతాయని భావించి, నల్లమల అడవుల దగ్గర రుద్రారం గ్రామంలోఉన్న పాడుబడిన బంగళాకు వెళ్తారు. ఆ బంగళా ఒకప్పుడు క్షుద్ర మాంత్రికుడు ఖాసీమ్వలి నివసించిన ప్రదేశమని, అతని ఆత్మ అక్కడేతిరుగు తోందని ప్రచారం ఉంటుంది. అనుభవాలుబంగళాలో అడుగుపెట్టిన తర్వాత వారికి వింత అనుభవాలు ఎదురవుతాయి. అక్కడ ఒక తాంత్రిక గ్రంథం దొరుకుతుంది. ఆ పుస్తకాన్ని వెంట తీసుకుని వచ్చిన దగ్గర నుంచి వారి జీవితాల్లో వింత సంఘటనలు ప్రారంభమవుతాయి. చివరికి బకాసుర ఎవరు? అతనిగతంఏమిటి? పరమేశ్ కలఅయిన రెస్టారెంట్ కల సాకారమవుతుందా? అనేది కథలోని ఆసక్తికరఅంశం. విశ్లేషణ కథలైన్ సింపుల్గా ఉన్నా ఆసక్తికరంగా అనిపిసుంది. ఐదుగురు స్నేహితులు కలిసి యూట్యూబ్ ద్వారా డబ్బు సంపాదించాలని ప్రయత్నించడం, దెయ్యాల వీడియోల కోసం హాంటెడ్ హౌస్కి వెళ్లడంవంటి ఆలోచనలు బాగున్నాయి. కానీ ఈ




కథను తెరపై ఉత్కంఠభరితంగా చూపించడంలో దర్శకుడు విఫలమయ్యాడు. హారర్ఎలిమెంట్స్లో భయం లేకుండా, కామెడీ ట్రాక్లో బలహీనత ఎక్కువగా కనిపిస్తుంది. పునరావృత సన్నివేశాలు, సిల్లీ హాస్యం ప్రేక్షకులను విసిగిస్తాయి. టెక్నికల్ వైపు చూస్తే, సినిమాటోగ్రఫీ, బ్యాక్గ్రౌండ్ స్కోర్, ఎడిటింగ్ పరిమిత స్థాయిలో సపోర్ట్ ఇచ్చాయి. కానీ కథలోని లోపాలను కప్పిపుచ్చలేక పోయాయి. క్లైమాక్స్ లో కూడాసీరియస్గాతీసుకువెళ్లాల్సిన చోట, కామెడీకి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం వల్లకథ బలహీనమైంది. ముగింపు హారర్ కామెడీ జానర్ సాధారణంగా ప్రేక్షకులను ఆకట్టుకునే జానర్అయినా, బకాసుర రెస్టారెంట్ మాత్రం అంచనాలను అందుకోలేకపోయింది. హారర్, కామెడీ రెండుట్రాక్లు బలహీనంగాఉండటంతో, వినోదం కోసం కూర్చున్న ప్రేక్షకులకునిరాశేమిగులుతుంది.

## సరికొత్త ఐఫోన్ 17 సిరీస్ విడుదల



టెక్ దిగ్గజం యాపిల్ మంగళవారం 17 సిరీస్ను అధికారికంగా విడుదల చేసింది. ఈసారి యాపిల్ నాలుగు మోడళ్లను లాంచ్ చేయడమే కాకుండా, అందరినీ ఆకర్షించేలా పేరుతో కొత్త మోడల్ను పరిచయం చేసింది. ఇది ఇప్పటివరకు వచ్చిన ఐఫోన్లలో అత్యంత పలుచటి, తేలికైన మోడల్ కావడం విశేషం. ఐఫోన్ ఎయిర్:అతి పలుచటి, అత్యంత తేలికైన ఐఫోన్ ఎప్పటిలాగే, ఈసారి కూడా యాపిల్ వినియోగదారులను ఆకట్టుకునే విధంగా నాలుగు మోడళ్లను లాంచ్ చేసింది. వాటిలో మోడళ్లతో పాటు, ఈసారి ప్రత్యేకంగా పేరిట ఒక కొత్త, సరికొత్త ఫోన్ను తీసుకొచ్చింది. ఈ సిరీస్లో అత్యంత విశేషమైన మోడల్. ఇది ఇప్పటివరకు విడుదలైన ఐఫోన్లలోనే అత్యంత పలుచని, అత్యంత తక్కువ బరువు కలిగిన ఫోన్గా యాపిల్ ప్రకటించింది. టైటానియం డిజైన్ ఉపయోగించడం వల్ల, ఇది తేలికగానే కాకుండా బలంగా కూడా ఉంటుంది. ఫోన్ ముందు, వెనుక భాగాల్లో సెరామిక్ షీల్డ్ 2 టెక్నాలజీని ఉపయోగించారు, ఇది గీతల నుండి మూడింతల ఎక్కువ రక్షణ కల్పిస్తుందని కంపెనీ తెలిపింది.